بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

NAZARAT NASHR-O-ISHA'AT (Publication Department) (నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్)

Ph: +91-1872-500970, Fax: 500971, +91-9872389575, Email : telugudesk@yahoo.in

**దైవ అవతారునితో చేరే వారు ప్రతి త్యాగమునకు సిద్ధమగుదురు. నేడు కూడ త్యాగములిచ్చువారు వందలాది, వేలాది మంది న్నారు. భావాల త్యాగము, ధన త్యాగము, బంధుత్వముల త్యాగములు గలవు. వీరందరు సంతోషముతో త్యాగమిచ్చుచున్నారు. కొన్ని ప్రాంతాలలో ప్రాణ త్యాగము కూడ ఇచ్చుచున్నారు. ఎందుకనగా వారి త్యాగములు వృధా కావని వారికి తెలుసు**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 15.08.2014 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠానానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తులను పఠించిరి. (అల్‌అన్ఫాల్ : 24)

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوا اسۡتَجِیۡبُوۡا لِلّٰہِ وَلِلرَّسُوۡلِ اِذَا دَعَاکُمۡ لِمَا یُحۡیِیۡکُمۡ

అనువాదము:ఓ విశ్వాసులారా! అల్లాహ్, ప్రవక్త మిమ్ములను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుడు. బ్రతికించుటకే అల్లాహ్ తమ ప్రవక్తలను పంపును. ఇది ఆధ్యాత్మిక జీవితమని, మృత్యువు నుండి బ్రతికించుట కాదని పవిత్ర ఖురాన్ ఈ అక్షరములతో స్పష్టమగుచున్నది. విశ్వాసుడు సదా సందేశహరుని పిలుపుపై హాజరై తన సంస్కరణకు ప్రయత్నించవలెనను సత్యమును కూడ ఇచట సూచించబడెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా అల్లాహ్ మన జీవితమునకు తగు ఏర్పాటు చేసెను. ఒక సంపూర్ణ, పరిపూర్ణ శాసనము పవిత్ర ఖురాన్ రూపంలో అందించెను. దీనిని అనుసరించుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆదర్శముగా చేసెను. వారికి ఎంత సమీపములో ఎవరుండిరో వారిపై అంతగా వారి ఆచరణాత్మక మధుర ప్రభావము పడెను. వారి భార్యలు ఈ మధురత్వమునకు అందరికంటే ఎక్కువ సాక్ష్యులు అయ్యే అవకాశముండెను. అందుకే ప్రశ్నించువాడు హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హాను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవర్తనలు ఎట్లుండెనని అడగగా کَانَ خُلُقُهُ الْقُرآنُ ఖురానే వారి ప్రవర్తన. అనగా పవిత్ర ఖురాన్‌లో వారి ఆదర్శము గలదని హజ్రత్ ఆయిషా తెలిపిరి.

సందేశహరులు ప్రపంచములో ఆదర్శముగా నుందురు. వారి వలన లేదా వారి ఆదర్శముతో ఎవరైనా మోసపోయె అవకాశము లేనే లేదు. ఇచట అల్లాహ్, అతని ప్రవక్తను ఒక్కటి చేసి అల్లాహ్ అనుననదే అతని ప్రవక్త అనునని తెలిపెను. ఆధ్యాత్మికత కోరునచో కన్నులు మూసుకొని ప్రవక్త వెనుక నడువుము, అనుసరింపుము. అతని ఆజ్ఞలను పాటించుము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఇట్లు కూడ నుడివెను. మీరు అల్లాహ్ ప్రేమను కోరునచో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత వహించుము. అల్లాహ్ ప్రేమతోనే ఆధ్యాత్మిక జీవితము లభించును. కనుక నిజమైన ఆధ్యాత్మిక జీవితము కొరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలుపుపై హాజరగుట తప్పనిసరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ فَاتَّبِعُوۡنِیۡ یُحۡبِبۡکُمُ اللّٰہُ నన్ను అనుసరించినచో అల్లాహ్ మిమ్ములను ప్రేమించునను అక్షరములలో ప్రకటించిన దానిని హృదయపూర్వకముగా నమ్మునంత వరకు ఒక ముస్లిం వాస్తవముగా నిజమైన విశ్వాసి

అనబడడు. వారిని అనుసరించుటకు వారి ఆదర్శము పవిత్ర ఖురాన్ రూపంలో వ్రాసి వున్నదని హజ్రత్ ఆయిషా తెలిపిరి. ఈ జాతి శత్రుత్వము కూడ మిమ్ములను అన్యాయమునకు ప్రోత్సహించకూడదని తెలిపినది పవిత్ర ఖురానే. అకారణముగా ఎవరిని హతమార్చుకుమని తెలిపినది పవిత్ర ఖురానే. సృష్టి హక్కులు చెల్లించమని తెలిపినది పవిత్ర ఖురానే. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దయాసాగరులని పవిత్ర ఖురానే తెలుపును. కులమతాలకతీతంగా అందరికి కరుణ, ఎందుకనగా దయ అతీతమును కోరును. పవిత్ర ఖురాన్‌ను చదివిన కొద్ది మార్గదర్శనము లభించుచు పోవును. పవిత్ర ఖురాన్ ప్రతి వ్యక్తి విమర్శను దూరము చేయును. నేటి ముస్లిముల అమలును చూసి ముస్లిమేతరులు లేదా విమర్శకులు విమర్శింతురు. నన్నెవరైనా అడిగినచో, ఎన్నో సార్లు ప్రజలు అడుగుదురు, అహ్మదీయులను అడుగుదురు. నేనిట్లందును. ఈ విమర్శకు పవిత్ర ఖురాన్‌లోని జుమా అధ్యాయపు ఈ సూక్తులలో అల్లాహ్, అతని ప్రవక్త ముందుగానే అనగా 14 వందల సం॥ల క్రితం సమాధానమిచ్చిరి. (జుమా :3-4)

هُوَالَّذِىْ بَعَثَ فِى الْاُمِّيّٖنَ رَسُوْلًا مِّنْهُمْ يَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِهٖ وَيُزَكِّيْهِمْ وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ ۚ وَاِنْ كَانُوْا مِنْ قَبْلُ لَفِىْ ضَلٰلٍ مُّبِيْنٍ ۝٣
وَّاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ ۗ وَهُوَالْعَزِيْزُ الْحَكِيْمُ

అనగా నిరక్షరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినిపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంధపు, వివేక బోధ బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో పడి వుండిరి. వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ ఇతనిని పంపెను. అతడు శక్తిమంతుడు, వివేకవంతుడు.

ఇప్పటి ముస్లిములచే వ్యక్తమగుచున్న మూర్ఖత్వము, దుర్మార్గము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కూడ యుండెను. దానిని దూరము చేయుటకు, జీవితమును ప్రసాదించు సందేశము ఇచ్చుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ పంపెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన ఆ జీవితమును ప్రసాదించు సందేశమును వ్యాపింపజేయుటకు అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో వచ్చి అహ్మదియ్య ముస్లిం జమాఅత్ దీనిని అందించుచున్నది. అందించుట దీని కర్తవ్యము. నేను జీవితమును ప్రసాదించుటకు వచ్చినానని వారు ప్రకటించినట్లు మనము చూచెదము. వారిని నమ్మినవారు జీవితము పొందిరి. జీవితమును ఇచ్చే ప్రవక్త ఇతడేనా అను విమర్శ దూరమగును. ఎందుకనగా ఈ స్థితులగునని వారు, అల్లాహ్ ముందే తెలిపిరి. ఇది జీవితమును ప్రసాదించు సందేశము, అటులనే వుండును. ఈ ప్రవక్త జీవితమును ప్రసాదించును. ఇది సదా, ప్రళయ దినము వరకుండును. కాని దీనిని అమలు చేయువారు, దీనిని పాటించువారుండరు. ఇటువంటి స్థితులలో అల్లాహ్ వారి సంపూర్ణ విధేయత, అనుసరణలో మసీహ్ మౌవూద్‌ను పంపును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. وَّاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ ఈ సూక్తి భావమేమనగా ఘోర దుర్మార్గము తర్వాత మార్గదర్శనము, వివేకమును పొందువారు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలు, శుభములను చూచువారు కేవలం రెండు పక్షములే వుండును. ఒకరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ కంటే ముందు కఠిన అంధకారములో యుండిరి. దాని తర్వాత దైవానుగ్రహముతో ప్రవక్తృత్వ కాలము వారు పొందిరి.

మహిమలను తమ కనులతో స్వయముగా చూచిరి, భవిష్యవాణీలను వీక్షించిరి. నమ్మకము వారిలో ఎంతగా మార్పు కలిగించెననగా ఆత్మకే పరిమితమైపోయిరి. పై సూక్తి ప్రకారము రెండవ పక్షము మసీహ్ మౌవూద్ పక్షము. ఎందుకనగా ఈ పక్షము కూడ అనుచరుల వలె మహిమలను చూడును. అంధకారము, దుర్మార్గము తర్వాత విశ్వాసమును పొందువారు. وَّاٰخَرِيْنَ مِنْهُمْ సూక్తిలో مِنْهُمْ అను పదముతో అనుచరులను పోలి వుందురని శుభము నుండి భాగము కల్పించబడెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు మహిమలను చూచినట్లే, భవిష్యవాణీలను వీక్షించినట్లే వీరు కూడ వీక్షింతురు. మధ్య కాలమునకు దీనితో అసలే భాగము లభించదు. ఇప్పుడు ఇటులనే జరిగినది. 13 వందల సం॥ల తర్వాత ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమల ద్వారము తెరుచుకొనెను. ప్రజలు తమ కనులతో వీక్షించిరి.

వారిట్లనిరి. తావూన్ వ్యాపించుట, హజ్ నుండి నిరోధించబడుటను అందరు స్వయాన చూచిరి. దేశములో రైలు సిద్ధమగుట, ఒంటెలు వృథా అగుట ఇవన్ని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలే. వీటిని ఈ కాలములో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు చూచినట్లే చూడబడెను. అందుకే ఈ అంతిమ పక్షమును مِنْهُمْ అని సంబోధించెను. వారు కూడ నిర్ణీత మహిమలలో అనుచరులతో చేరుదురను సూచన ఇందులో గలదు. 13 వందల సం॥లలో ప్రవక్తృత్వ విధానమును ఎవరు పొందిరో గ్రహించి చూడుము. మా జమాఅత్ పుట్టించబడిన ఈ కాలములో అనేక రకాలుగా ఈ జమాఅత్‌నకు అనుచరులతో పోలిక గలదు. అనుచరులు చూచినట్లే వీరు మహిమలు, భవిష్యవాణీలను చూచెదరు. అనుచరుల వలె అల్లాహ్ తాజా చిహ్నములు, సహాయ సంకేతములను చూచి నమ్మకమును పొందెదరు. అనుచరుల వలె అల్లాహ్ మార్గములో అపహాస్యము, ఎగతాళి, నిందారోపణ, బాధలు, దూషణలు, ఎడబాటును ఎదుర్కొంటున్నారు. వారు అనుచరుల వలె అల్లాహ్ విస్పష్ట సంకేతములు, ఆకాశ సహాయములు, వివేక బోధనతో పవిత్ర జీవితము పొందుచున్నారు. అనుచరులు విలపించి నట్లే ప్రార్థనలలో విలపించుచు, సాష్టాంగ స్థలములను కనీళ్ళతో తడి చేయుచున్న వారు అనేకులు గలరు.

నేను జీవితమునిచ్చుటకు వచ్చినానను వారి దావా గొప్పస్థాయిలో పూర్తి అయినది, అగుచున్నది. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతలో వారి ద్వారా ప్రపంచమునకు అల్లాహ్ జీవితము ప్రసాదించుచున్నాడు. ఇప్పుడు దైవశాసనమును అర్థము చేసుకొనుట వారి వాక్యముతోనే సాధ్యమగును. పవిత్ర ఖురాన్ జ్ఞానములు, రహస్యములను తెలుపుట వారి బాధ్యతే. ప్రజలకు వారి ద్వారనే ఆధ్యాత్మిక జీవితము లభించుచున్నది, లభించును. 14 వందల సం॥ల తర్వాత ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ అనుసరణ, ప్రేమలో లీనమై సర్వశ్రేష్ట ఆదర్శమును వారే చూపిరి. ఈ ఆచరణీయ, ప్రవర్తనల జీవిత ప్రయోజనము నేడు కూడ కొనసాగుచున్నది. కనుక ఇస్లాం బోధన,ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శములో ఎలాంటి కొరత లేదు. సంపూర్ణ, సర్వశ్రేష్ట ఆదర్శము గలదు. లోపము విద్యావంతులలో, లేదా తప్పుదోవ పట్టించుచున్న ఈ విద్యావంతులను అనుసరించుచున్న ప్రజలలో గలదు. సందేశహరుల దావా ప్రకారము సందేశహరులు జీవితమును ప్రసాదించుటకు వచ్చుదురను విషయము సరైనది కానిచో దైవ ఉనికిపైనే నమ్మకము సడలిపోవును. జీవితము ప్రసాదించు ఏ విషయము లేని మతమము నిర్జీవ మతమగును. అందుకే ప్రజలు ఈ మతములను వీడుచున్నారు. ఈ మతములతో సంప్రదాయ సంబంధము తప్ప విశ్వాసము లేదు. మనము ఆధ్యాత్మిక జీవితమును పొందుచుండుటకు ఈ కాలములో కూడ అల్లాహ్

తన ప్రవక్తను పంపి తన తాజా బోధనను మన ముందుంచినందుకు ముస్లిములపై అల్లాహ్ అనుగ్రహము గలదు. ఇక్కడ మరో విషయము గుర్తుంచుకొనుము. దైవ అవతారున్ని నమ్మువారు, జీవితమును పొందువారు, జీవితమును ప్రసాదించువారు త్యాగములు సమర్పించవలసి యుండును. అవతారునితో కలిసేవారు అన్ని రకాల త్యాగములకు సిద్ధమగుదురు. ఎందుకనగా వారి త్యాగములు వృధా కావని వారికి తెలుసు. త్యాగముల ప్రాముఖ్యత వారికి తెలుసు. అందుకు వారు కొన్ని సార్లు ఈ బాహ్య జీవితమును ఆధ్యాత్మిక జీవితము కొరకు త్యాగము చేయుదురు. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలములో కూడ తమ కుటుంబము, బంధువులు, వ్యాపారము తుదకు ప్రాణ త్యాగము కూడ ఇచ్చిన వారుండిరి. విశ్వసించువారు తరచు భావాల, బంధువుల, ఆర్థిక త్యాగములు ఇవ్వవలసి యుండును. కాని ప్రాణ త్యాగము కూడ ఇచ్చువారుందురు. వీటన్నిటిని త్యాగము చేసిన వారుండిరి. కాని తమ ఆధ్యాత్మిక జీవితముపై మృత్యువును రానివ్వలేదు. నేడు కూడ వందలాది, వేలాది మంది త్యాగములిచ్చు వారున్నారు. భావముల త్యాగము, ఆర్థిక త్యాగము, బంధువుల త్యాగము గలదు. ఈ త్యాగములన్నిటిని సంతోషముతో ఇచ్చుచున్నారు. కొన్ని ప్రాంతాలలో ప్రాణ త్యాగము కూడ ఇచ్చుచున్నారు. అహ్మదియ్య సంస్థను, జీవితము ప్రసాదించు సందేశమును స్వీకరించగానే కష్టముల, ఆపదల కాలము కొందరికి మొదలగును. కాని వారు దీనిని లెక్కచేయరు. ఆధ్యాత్మిక జీవితమునకు ప్రాపంచిక జీవితముపై ప్రాధాన్యత ఇత్తురు.

అరబ్బులైన హుసాముద్దీన్ గారొకరు ఒక సారి ఒక సందేశము పంపిరి. కొంత కాలము క్రితము నేను బైఅత్ చేసినాను. చాలా కష్టములు ఎదురగుచున్నవి. మౌల్వీల సూచన మేరకు నా భార్య అల్అజ్హర్ నుండి అవిశ్వాసుడని తీర్మనము తీసుకొచ్చినది. మేము విడిపోయినాము. అనంతరం జమాఅత్‌ను వీడమని కుటుంబ సభ్యులు చాలా ఒత్తిడి చేసిరి. కాని నేను ఎవరిని పట్టించుకోలేదు. ఆ భార్యతో నాకు నలుగురు సంతానము గలరు. అన్ని పోయినను నేనింకా విశ్వాసముపైనే వున్నాను. బైఅత్ తర్వాత అపరిచయ వాస్తవము నాకు తెలసినది. ఆం॥హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంఆదేశము అర్థమైనది. అనగా ఇస్లాం అపరిచయ స్థితిలో ప్రారంభమైనది. అంతములో కూడ అపరిచయ స్థితిని ఎదుర్కొనును. కావున అపరిచయస్తులకు శుభాకాంక్షలు.

ఇటులనే తన్జానియా నుండి మన అమీర్ గారిట్లు వ్రాసిరి. అక్కడ ఒక ప్రచార కార్యక్రమము నిర్వహించే అవకాశము లభించినది. అనేక ప్రాంతాల నుండి క్రొత్త బైఅత్‌లు వచ్చినవి. అందులో సోంగామలె అను ఒక గ్రామము గలదు. అక్కడ అహ్మదియేతరుల మస్జిద్ కూడ గలదు. ఆ మస్జిదులో ప్రార్థన చేయు 90% ముస్లిములు అహ్మదియ్య జమాఅత్‌లో చేరిరి. తన్జానియాలో అహ్మదియేతరుల బక్వాటా అను సమితి యున్నది. అది తీవ్ర వ్యతిరేకత మొదలు పెట్టెను. మొదటగా భయపెట్టిరి, బెరించిరి, మా మస్జిదును ఆహుతి చేయుటకు వచ్చిరని వివిధ రకాల అపనిందలు వేసిరి. వీరు వేరే మస్జిద్ నిర్మించుచున్నారు. విభేదమును సృష్టించుచున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించుచున్నారు. వీరు చేసే పనులను అహ్మదీయులపై ఆరోపించిరి. ఏది ఏమైనా అల్లాహ్ ఎంతో కరుణించెను. వీరందరు దైవకృపానుసారము విశ్వాసముపై స్థిరముగా వున్నారు. కష్టములను సహించిరి కాని ఎవరిని పట్టించుకోలేదు.

ఇప్పుడు ఇంకొక మూడవ ఉదా॥ తెలిపెదను. ఇంతకు ముందుది తూర్పు ఆఫ్రీకాది కాగా ఇప్పుడిది పశ్చిమ ఆఫ్రీకాది. బోర్కీనాఫాసు, ఫ్రంచ్ ప్రాంతమిది. ఇక్కడ కూడ గంజార్గో ప్రాంతము గలదు. గత సం॥

అక్కడ 500 మంది బైఅత్ చేసినారు. గ్రామ సర్పంచ్, ఇమామ్ కూడ బైఅత్‌లో పాల్గొన్నారు. వారి సమీప బంధువులైన ప్రక్క గ్రామము వారు వ్యతిరేకించిరి. సామాజిక బహిర్కణకు గురి చేసిరి. సలాం చేయుట, కలుసుట, ఆర్థిక లావాదేవీలను నిలిపివేసిరి. ఆ పట్టణములో ప్రార్థన చేయుటకు చిన్న స్థలము యుండెను. అక్కడ ప్రార్థన చేయకుండా ఆంక్షలు విధించిరి. వ్యతిరేకత పెరిగినది. బాహ్యరూపంలో దూరప్రాంతములో వుండే వీరు, నిరక్షరాస్యులైనను ఎవరి వ్యతిరేకతను పట్టించుకోక విశ్వాసముపై స్థిరముగా యుండిరి. ఇప్పుడు అల్లాహ్ పరిస్థితులను చక్కదిద్దెను. అల్లాహ్ సహాయములే ఇటువంటి త్యాగములకు సిద్ధము చేయును, స్థిరత్వము కలిగించును. కనుక శాశ్వత ఆధ్యాత్మిక జీవితము కొరకు త్యాగములు సమర్పించవలసి వచ్చును.

కాని కొన్ని సార్లు అన్ని త్యాగములకు సిద్ధమున్నవారిని త్యాగములివ్వక ముందే మానవుడు ఆశ్చర్యమునకు గురయ్యే విధంగా అన్ని రకాలుగా అల్లాహ్ అనుగ్రహించును. మానవుని త్యాగము అందుకు బహుమానము గురించి మనమొక ప్రాపంచిక ఉదా॥ను ప్రవేశపెట్టెదము. చాలా మంది వినే వుందురు. ఒక ఈరానీ రాజు యుండెను. ఇదొక సామెత. తన మంత్రితో కలిసి వృక్షములు నాటుచున్న ఒక వ్యవసాయదారుని వద్ద నుండి వెళ్ళెను. అతని వయసు ప్రకారము ఆ వృక్షపు ఫలములతో అతని లబ్ది కలిగే అవకాశము లేకుండెను. ఈ వృక్షము నాటడముతో నీకే లాభము కలుగుని రాజు అడిగెను. పూర్వీకులు నాటిన వృక్షముల, త్యాగముల ఫలములను మనము తింటున్నాము, మనము నాటిన వాటితో మన సంతానము తినును. రాజు అనందపడిన సందర్భమున “జిహ్” అనే సంప్రదాయముండెను. అనగా “జిహ్” అన్నప్పుడు మంత్రి అతనికి బహుమానము ఇవ్వవలెననే సూచన ఇచ్చివుండెను. వ్యవసాయదారుని ఈ మాట విని రాజు అనందపడి జిహ్ అనెను. కనుక మంత్రి అతనికి పైసల ఒక సంచి ఇచ్చెను. ఈ సంచి తీసుకొని వ్యవసాయదారుడు ఇట్లనెను. ఈ వృక్షము నాటిన వెంటనే ఫలము అందించెను. మాట్లాడముతో లాభమేమిటి. ఈ మాట విని రాజుకు మరల ఆనందము కలిగి జిహ్ అనెను. మంత్రి మరల ఒక సంచి చ్చెను. మరల వ్యవసాయదారుడు ఇట్లనెను. వృక్షము ఎన్నో సం॥లలో పెరగును, ఫలము కూడ ఒక్క సారే ఇచ్చును. కాని వృక్షము నాటగానే రెండు సార్లు ఫలమిచ్చెను. ఇది విని రాజు మరల జిహ్ అనెను. వెంటనే రాజు ఇప్పుడిక్కడి నుండి వెళ్ళెదము లేనిచో ఈ వృద్ధుడు మనల్ని దోచుకొనును అనెను. ఇది ప్రాపంచిక రాజుల స్థితి. బహుమానములు ఇత్తురు కాని నిధులు ముగిసే భయము కూడ వారికుండును. కాని మన అల్లాహ్ అంతము కాని బహుమానములు ఇచ్చుచు పోవును. ఆధ్యాత్మిక జీవితము ఇచ్చిన తర్వాత శాశ్వత జీవితమిచ్చును. ఆ పరలోక జీవితములో కూడ బహుమానము ఇచ్చును, పెంచుచుపోవును. క్రైస్తవులు పర్వతముల సురంగములలో తలదాచుకొని విశ్వాసమును రక్షించుకొనిరి. తమ ఆధ్యాత్మిక జీవితము కొరకు పర్వతముల వెనుకకు పోయిరి. ఒక రోజు స్వాతంత్ర్యము లభించునని వారికి నమ్మకముండెను. ఇన్షాఅల్లాహ్! ఇటులనే మనకు విజయము లభించునని ముహమ్మదీయ మసీహ్ బానిసలకు  వారికంటే ఎక్కువ నమ్మకము గలదు. ఈ కష్టకాలములో మనము కూడ మన విశ్వాసమును రక్షించుకోవలెను. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకందించిన జీవిత జలము నుండి లబ్ది పొందుచూ పోవలెను.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనేక చోట్ల తన విజయమును ప్రస్తావించిరి. ఒక చోట వారిట్లనిరి. ఓ ప్రజలారా! వినుము. భూమ్యాకాశములను పుట్టించిన వాని భవిష్యవాణి ఇది. అతడు తన సంస్థను అన్ని దేశాలలో వ్యాపింపజేయును. (అల్లాహ్ కృపానుసారము వ్యాపించుచున్నది)

నిదర్శనము, ఋజువు పరంగా వారికి విజయము నొసంగును. ఆ రోజులు వచ్చుచున్నవి లేదు లేదు సమీపములో నున్నవి. గౌరవముతో గుర్తు చేయబడు ఒకే ధర్మము ప్రపంచములో నుండును. అల్లాహ్ ఈ ధర్మము, సంస్థకు గొప్పగా, అసాధారణ రీతిలో ప్రగతి కలిగించును. దీనిని అంతము చేయుటకు చింతించుచున్న ప్రతి ఒక్కడిని నాశనము చేయును. ఈ విజయము శాశ్వతముగా అనగా ప్రళయ దినము వరకుండును. ఇప్పుడు నన్ను అపహాస్యము చేసినచో నష్టమేమిటి ? అపహాస్యమునకు గురి చేయబడని ఏ సందేశహరుడు లేడు. అందుకే మసీహ్ మౌవూద్‌తో కూడ అపహాస్యము తప్పక జరగవలసి యుండెను. అల్లాహ్ ఇట్లు నెడివెను. يٰحَسۡرَةً عَلَى الۡعِبَادِ ۚ مَا يَاۡتِيۡهِمۡ مِّنۡ رَّسُوۡلٍ اِلَّا كَانُوۡا بِهٖ يَسۡتَهۡزِءُوۡنَ (యాసీన్:31) ప్రతి సందేశహరునితో అపహాస్యము చేయబడుట ఒక దైవ సంకేతము. (అహ్మదియేతరుల అభిప్రాయము మేరకు) ప్రజలు చూచుచుండగా ఒక వ్యక్తి (హజ్రత్ ఈసా అలైహిస్సలాం గురించి అందురు) ఆకాశము నుండి వచ్చినచో, అతని వెంట దైవదూతలు కూడ వున్నచో ఎవడు అపహాస్యము చేయును. ఈ నిదర్శముతో కూడ మసీహ్ మౌవూద్ ఆకాశము నుండి అవతరించుననుది ఒక భూటకపు ఆలోచన అని ఒక వివేకి అర్థము చేసుకోవచ్చును. గుర్తుంచుకొనుము! ఎవడు ఆకాశము నుండి దిగడు. ఇప్పుడు బ్రతికి వున్న మా వ్యతిరేకులందరు మరణింతురు. మరియమ్మ కుమారున్ని ఆకాశము నుండి దిగుచు ఎవడు చూడడు. మిగిలివున్న వారి సంతానము మరణించును. కాని మరియమ్మ కుమారున్ని ఆకాశము నుండి దిగుచు వారు కూడ చూడరు. సంతానపు సంతానము కూడ మరణించును. వారిలో కూడ ఎవడు మరియమ్మ కుమారున్ని ఆకాశము నుండి దిగుచు చూడడు. అప్పుడు అల్లాహ్ వారి హృదయములో ఆందోళన కలిగించును. శిలువ విజయ సమయము కూడ ముగిసెను. ప్రపంచము మారిపోయెను. కాని మరియమ్మ కుమారుడు ఆకాశము నుండి ఇంత వరకు దిగలేదు. అప్పుడు వివేకులు ఒక్కసారిగా ఈ విశ్వాసము నుండి విసిగు చెందుదురు. నేటి నుండి మూడవ శతాబ్దము పూర్తి కాకముందే ఈసా కొరకు ఎదురు చూచుచున్న ముస్లిములు, క్రైస్తవులు ఘోరముగా ద్వేషించుకొని ఈ అసత్యపు విశ్వాసమును వీడుదురు. ప్రపంచములో ఒకే ధర్మము, ఒకే మార్గదర్శి వుండును. నేను ఒక విత్తనమును నాటుటకు వచ్చితిని. కనుక నా హస్తముతో ఆ విత్తనము నాటబడెను, ఇప్పుడది పెరుగును, వ్యాపించును, దానిని నివారించు ఎవడుండడు. ఇన్షాఅల్లాహ్.

ఈ విధముగా అల్లాహ్ క్రొత్త క్రొత్త మార్గములను తెరుచుచున్నాడు. ఈ విషయమును అర్థము చేసుకోవలెనని అల్లాహ్ ప్రజల హృదయములో ఆలోచన కలిగించుచున్నాడు. ఈ ఫలించు, వ్యాపించు వృక్ష భాగముగా సదా వుండువారగుదుము గాక! మన విశ్వాసములు దృఢ పర్వతముల వలె వుండు గాక! మనము మన బాధ్యతలను సదా నిర్వర్తించువారగుదుము గాక!

☼☼☼☼☼

*Summary: Majlis Ansarullah Bharat, Telugu Translation:Hafiz Syed Rasool Niyaz, Telugu Desk Ahmadiyya Mohalla, P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143 516, Punjab*